


షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 42 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 1 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 42 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 1 January 2024 PAGES : 8 PRICE : 5/-


# నాకు హైకమాండ్ ఎవరూ లేరు

- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే మా లక్ష్యం
- దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ
- ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం చంద్రబాబు
- గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు హాజరు



**యల్లమంద**

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి - మిగతా3లో



## రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు

- ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన గుడివాడ అమర్‌నాథ్
- రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?
- సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని అమర్ నాథ్ విమర్శ
- తమ పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని వ్యాఖ్య
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్

**విజయవాడ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం ఏమయిందని అమర్ నాథ్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి అమలు చేస్తారని అడిగారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల - మిగతా3లో






## సమష్టి విజయాల వత్సరం..



- 2025లోనూ వికసిత్ భారత్ దిశగా అడుగులు
- ప్రగతి, ఐక్యత, వికసిత్ భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుంది
- భారతదేశం అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన సంవత్సరం 2024
- భారతదేశ విధానాలు, కార్యక్రమాలతో దేశంలో నిలకడైన మార్పులు వచ్చాయని, ముఖ్యంగా గ్రామీణ-పట్టణ అసమతౌల్యత తొలగింది

## వెల్కమ్ 2025


కళ్లు మిరుమిట్లు గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా పాతకు వీడ్కోలు పలుకుతూ, కొత్తకు స్వాగతం చెబుతూ...




## ఏపీలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు

**అమరావతి**

ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూటమి ప్రభుత్వం పదోన్నతులు కల్పిచింది. ఐదుగురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు కల్పించింది. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ సీఎస్‌గా సురేష్ కుమార్‌ను నియమించింది. ప్రస్తుతం కేంద్రంలో సాల్మన్ ఆరోక్య రాజ్ డిప్యుటేషన్‌పై ఉన్నారు. కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, శ్రీధర్‌కు.. కార్యదర్శి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంఓలో సహాయ కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా ఉన్నారు. కొత్తగా అక్కడే సీఎం కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాకు పదోన్నతి కల్పించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్‌ను నియమించింది. కడప జిల్లా కలెక్టర్‌గా శ్రీధర్ కొనసాగనున్నారు. ఇద్దరు ఐపీఎస్‌లు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌కు ఏపీ ప్రభుత్వం పదోన్నతులు కల్పిచింది.





## అంతా అమరావతికేనా

రాజధాని నిర్మాణం కోసం అప్పులు చేసి మరీ జనవరి నెల నుంచి పనులు ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. సీఆర్డీఏ కు ఇప్పటికే ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల పనులకు సంబంధించి అనుమతిమంజూరు చేశారు.



**విజయవాడ**

అమరావతి నిర్మాణానికి మాత్రం అరవై కోట్ల నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం అప్పులు చేసి మరీ జనవరి నెల నుంచి పనులు ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. సీఆర్డీఏ కు ఇప్పటికే ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల పనులకు సంబంధించి అనుమతిమంజూరు చేశారు. ఈవిషయాన్ని మున్సిపల్ మంత్రి నారాయణ తెలిపారు. మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. జనవరి నెల నుంచి పనులు ప్రారంభం కావాలని చంద్రబాబు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అయితే అమరావతిపై పెట్టిన శ్రద్ధ, ఖర్చుచేస్తున్న నిధులను సంక్షేమం కోసం మాత్రం పెట్టడంలో - మిగతా3లో



## అంతరిక్షంలో వ్యోమగాములకు 16 సార్లు న్యూఇయర్

- వాళ్లు మాత్రమే 2025కి 16 సార్లు స్వాగతం పలుకుతారని తెలుసా!?
- గంటకు 28 వేల కిలోమీటర్లు తిరుగుతున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్
- 90 నిమిషాల్లో భూమి చుట్టివేత
- 24 గంటల్లో 16 సార్లు తిరుగుతున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్
- వ్యోమగాములకు కొత్త ఏడాదికి 16 సార్లు స్వాగతంపలికే అవకాశం

## వైసీపీ నేతలు అలా చేస్తే తాట తీస్తాం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాస్ వార్నింగ్
- గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడిహేయమైన చర్య
- గత ఐదేళ్లలో వైసీపీ నేతలు అధికారం అడ్డం పెట్టుకొని యతేచ్ఛగా దాడులు చేశారు
- జగన్ అహంకారం వైసీపీ నేతలకు అలవాటు అయింది
- రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం



**కడప**

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక వైసీపీ నేతలు దాడులు చేస్తామంటే సహించమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడిహేయమైన చర్య అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు అధికారం అడ్డం పెట్టుకొని యతేచ్ఛగా దాడులు చేశారని ధ్వజమెత్తారు. జగన్ అహంకారం వైసీపీ నేతలకు అలవాటు అయిందని మండిపడ్డారు. ఇప్పుడు కూడా ఆఫీసుల్లోకి చొరబడి దాడి చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ - మిగతా3లో

# నాకు హైకమాండ్ ఎవరూ లేరు

-మొదటిపేజీ తరువాయి

పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది.

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు.



గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి. చంద్రబాబు నాయుడు కు హెలిపాడ్ వద్ద పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, సెర్ఫ్ సీఈవో వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు , డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, యరపతినేని శ్రీనివాసరావు, కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస్ , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు.

# రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు..

-మొదటిపేజీ తరువాయి

సమయం ఇస్తామని చెప్పామని... ఇప్పటి నుంచి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మోసాలను ఎండగడతామని అన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ( ఏడీఆర్ ) ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు.



రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్ పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు.

వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులు వేయలని దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఇంతకీ చంద్రబాబు తెచ్చిన లక్ష కోట్ల అప్పు అంతా ప్రజలకూ చేరక, పథకాలకూ అమలు కాక ఏమైనట్లు అని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని కూడా అక్కడికి ఎంపీకి తెలియదట అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ నిర్దేశకత్వంలో ప్రజా వ్యతిరేక పాలనపై వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ నేతలు అలా చేస్తే తాట తీస్తాం..

-మొదటిపేజీ తరువాయి

24 గంటల్లో ఘటనాస్థలానికి చేరుకొని ఎంపీడీవోను పరామర్శించారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం ఉగాది నుంచి ప్రారంభిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

**ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి..**

కాగా.. అన్నమయ్య జిల్లాలో వైసీపీ మూకలు మరోసారి రెచ్చిపోయారు. కూటమి ప్రభుత్వంలోనూ వారి దాడులు కొనసాగుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో ఓ అధికారిపై విచక్షణ రహితంగా వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుకు తీవ్రగాయాలయ్యాయి. వైసీపీ మూకలు మూకుమ్మడిగా ఎంపీడీవోపై దాడికి పాల్పడ్డారు. ఎంపీడీవో జవహర్‌బాబుపై వైసీపీ నేత సుదర్శన్‌రెడ్డి, అనుచరులు కర్రలు, కుర్చీలతో దాడి చేశారు. తలుపుకు గడియపెట్టి ఎంపీడీవో జవహర్‌బాబును ఒంటరిగా చేసి కర్రలు, కుర్చీలు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధిత ఎంపీడీఓ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గది తాళాలు అడిగితే ఇవ్వలేదని అక్కసుతో వైసీపీ నేతలు గొడవకు దిగారని అన్నారు. ఎంపీడీవో జవహర్‌బాబుకు గాయాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. ఎంపీపీ గది తాళాలు ఇవ్వకపోవడంతోనే తనపై దాడి చేశారని ఎంపీడీవో జవహర్‌బాబు తెలిపారు. టీడీపీ, వైసీపీ శ్రేణులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అన్నమయ్య జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరువర్గాలను పోలీసులు అక్కడ నుంచి పంపించివేశారు. ఎంపీడీఓను రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎంపీడీవోను ఫోన్‌లో మంత్రి రాంప్రసాద్, కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు, టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగింపు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో సంచాలకులు తెలియజేశారు.

## అంతా అమరావతికేనా

-మొదటిపేజీ తరువాయి

కూటమి సర్కార్ ఒకింత వెనకడుగు వేస్తుందన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.రాజధాని నిర్మాణం కావాలంటే ఉన్నట్లుండి అభివృద్ధి కాదని, కాలానుగుణంగా అక్కడ పరిస్థితులను బట్టి రాజధాని ప్రాంతం విస్తరిస్తుందన్నఅభిప్రాయం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తుంది. కానీ అదే పనిగా ఒకే పనికి ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి అసెంబ్లీ, సచివాలయం భవనాలను నిర్మించడం, అదీ ఇంత హడావిడిగా చేయడం ఎందుకన్న ప్రశ్నలు నెట్టింట వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రాధాన్యత అంశమేకావచ్చు కానీ, అదే సమయంలో పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు కూడా అంతే అవసరమని చెబుతున్నారు. భారీగా అప్పులను సేకరించి వాటిని రాజధాని ఒక్కదానికే ఖర్చు చేయడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులకు తొలి విడతే ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తే వ్యయం లక్ష కోట్లు దాటే అవకాశం లేకపోలేదన్న అనుమానం కలుగుతుంది. రాజధానితో లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పిన చంద్రబాబు లక్ష కోట్లు అప్పులు చేసి మరీ అమరావతికి అందాలను తేవడం అవసరమా? అన్న ప్రశ్నలు కూటమి పార్టీలను ఇబ్బంది పెడుతున్నాయి.టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధాని అమరావతికి ప్రాధాన్యత ఇస్తారని అందరూ ఊహించిందే. అయితే అదే సమయంలో ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల మ్యానిఫేస్టోను చూసి జనం కూటమి పార్టీల వైపు మొగ్గారు. ఏదైనా సమతుల్యంతో పనులు జరగాలి. ఇటు అభివృద్ధి పనులు, అటు సంక్షేమం సమానంగా జరుపుకుంటూ వెళితే ప్రజల్లో కూడా ఎలాంటి వ్యతిరేకత రాదని, కానీ వేల కోట్ల నిధులు అమరావతిలో కుమ్మరించడంపై సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. రాజధానిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలు ఉన్నందున, వాటిని మళ్లీ నిర్మించకుండా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెడితే బాగుంటుందన్న సూచనలు కూడా వెలువడుతున్నాయి.అమరావతి అభివృద్ధి చెందినంత మాత్రాన పోలో మంటూ పెట్టుబడులు వచ్చిపడతాయా? అన్న ప్రశ్నలు కూడా వినపడుతున్నాయి. సొంత పార్టీ క్యాడర్ కూడా ఈ విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్ననిర్ణయాలపై పెదవి విరుస్తుంది. ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి మాటనిలబెట్టుకునే ప్రయత్నం చేయాలి తప్పించి, నిధులన్నీఒకేచోట కుమ్మరించడం ఎంత వరకూ సబబని మరి కొందరు సోషల్ మీడియాలో నేరుగా పార్టీ నేతలను నిలదీస్తూనే

# నదుల అనుసంధానంపై ప్రధాన గురి....

**విజయవాడ :** ఏటా వరదల సమయంలో సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. గోదావరి నదిలో కడలి పాలవుతున్న వేలాది టిఎంసీల నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ద్వారా కరవు పారద్రోలాలని యోచిస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు.గోదావరి జలాలను బనకచర్లకు తరలించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్–2047 డాక్యుమెంట్‌లో పది సూత్రాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకూ సీమకు నీళ్లివ్వాలనే ఆలోచన ఎవరూ చేయలేదు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఒక ఒప్పందం జరిగిందని, ఆ సందర్భంలో శ్రీశైలం నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కెనాల్ నీరివ్వడానికి తాను సిద్ధంగా ఉన్నామని అన్నారని గుర్తు చేశారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ, తమిళనాడుకు నీరిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఏపీలో ఉన్న 90 శాతం ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన ఘనత టీడీపీది. గండికోట, కండలేరు, సోమశిల ఇలా అనేక ప్రాజెక్టులు నిర్మించాం. 2014 రాష్ట్ర విభజన సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని 7 మండలాలను ఏపీకి ఇస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రధాని మోదీకి చెప్పగా 7 మండలాలను ఏపీలో కలుపుతూ ఆర్డినెన్స్ తెచ్చారు. నీటి విషయంలో ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశాను. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రారంభించి పూర్తిచేశానన్నారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 3 వేల టీఎంసీల నీటిలో 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టడమే ఈ ప్రాజెక్టు చేపట్టడం వెనుక ముఖ్య ఉద్దేశమని వివరించారు.ప్రాజెక్టు పూర్తైతే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ కాగా, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తామన్నారు.మూడోదశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాము. గోదావరి నీటిని కృష్ణా నదికి దాని నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తరలిస్తాము. ఈ ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. పెన్నా నది ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో కరవును అరికట్టవచ్చన్నారు.వర్షపాతం ఎక్కువగా ఉన్నా నీటి కొరత ఉందని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింది. సకాలంలో నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రతనాల సీమగా మార్చవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. మా ప్రభుత్వంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో తలసరి ఆదాయం 4–5 శాతానికి చేరింది. పట్టిసీమ రాకతో సకాలంలో పంట చేతికి అందుతోంది. 1970లో 371 టీఎంసీల నీరు 1994లో 5,959 టీఎంసీ నీరు 2024లో 4,114 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయిందని వివరించారు.ఈ 50 ఏళ్లలో సగటున యేడాదికి 3 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. ఈసారి వరుణుడు కరుణించడం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతగా పనిచేయడంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 983 టీఎంసీలు నీటి నిల్వ ఉందని ప్రస్తుతం రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 729 టీఎంసీలుగా ఉందన్నారు. నదుల అనుసంధానం చేసి ఎక్కడికక్కడ రిజర్వాయర్లు కడితే రాష్ట్రంలో నీటి సమస్య అనేదే ఉండదన్నారు.

**డెల్టాకు ... రాయలసీమకు**

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్ల కు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. పోలవరంతో పాటు కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్యరూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.బనకచర్ల ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు.ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు.మొదట గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు.బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, ఎస్ఆర్‌బీసీ, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు.పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది. పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు.అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరి కి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్ట్ భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయం పై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 01.01.25
బుధవారం



64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుంది

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పేదల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిశంబర్ 31)** పేదల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం పొన్నలూరు మండలం సుంకిరెడ్డి పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మంత్రి పింఛన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు గతంలో 3వేల రూపాయలు ఉన్న వృద్ధాప్య పెన్షన్‌ని 4వేల రూపాయలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే 63 లక్షల మందికి రెండువేల ఏడు వందల కోట్ల రూపాయలకు పైగా పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఖచ్చితంగా 1వ తేదీనే పెన్షన్ లు పంపిణీ చేస్తున్నామని, 1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గతంలో భర్త చనిపోతే వితంతు పెన్షన్ పొందడానికి ఆరు నెలల సమయం పట్టేదని, అలాకాకుండా భర్త చనిపోయిన నెలలోనే పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వెంటనే అమలు చేస్తునట్లు అయన చెప్పారు. ఈ నెలలో కొత్తగా 5402 మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు చేసి ఇస్తునట్లు అయన తెలిపారు. ఎవరైనా వలసలు వెళ్ళి రాలేని స్థితిలో ఉన్న వారు ప్రతి మూడు (తరువాయి 4లో...)

# నకిలీ పోలీసుల ఆట కట్టించిన ప్రకాశం పోలీసులు

### ముద్దాయిలు అరెస్టు
### పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)**

నకిలీ పోలీసుల ఆట కట్టించారు జిల్లా పోలీసులు. ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. ఒంగోలులోని భాగ్య నగర్ రెండో లైన్‌లో సెలూన్ పెట్టుకొని శ్యాం కుమార్ జీవిస్తున్నాడు. డబ్బులు అవసరమై ఫిర్యాది వద్ద సుమారు 10 నెలల క్రితం 10 లక్షల రూపాయల డబ్బులు అవసరం ఉందని, 6 నెలల్లో తిరిగి ఇస్తానని, 10 లక్షలు డబ్బులు తీసుకొని, ఫిర్యాది పదే, పదే డబ్బులు తిరిగి ఇవ్వమని ఒత్తిడి చేస్తుండగా, ఎలాగైనా ఫిర్యాదికి ఇవ్వాల్సిన డబ్బులు ఎగ్గొట్టాలని, అదేవిధంగా ఫిర్యాదిని బెదిరించి డబ్బులు గుంజాలని పథకం పన్నాడు శ్యామ్ కుమార్. తనకు పరిచయం ఉన్న హైదరాబాదులో ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తూ అప్పుడప్పుడు చిన్న చిన్న యుట్యూబ్ వీడియోలు విజయలక్ష్మిని సంప్రదించి విషయం చెప్పి తనకు సహాయం చేయాలని కోరాడు. అందుకుగాను ప్రతిఫలంగా డబ్బులు చెల్లిస్తానని చెప్పగా, దానికి విజయలక్ష్మి అంగీకరించింది. హైదరాబాదు నుండి తన బంధువులు మరియు స్నేహితులైన హైదరాబాద్‌కు చెందిన సందాపురం శ్రీశైలం (ఎస్ఐగా), సురేష్ (సిఐగా), రాజు (కానిస్టేబుల్‌గా) నటించారు. అంబరపేట శ్రీలక్ష్మి మహిళా కానిస్టేబుల్‌గా నటించింది. కొక్కిరపాటి దుర్గా ప్రసాద్, దోర్నాల వినోద్ కుమార్, దోర్నాల శ్రీశైలంతో పథకంలో భాగంగా హైదరాబాద్‌లోని కృష్ణా నగర్ నందు సినిమా షూటింగ్‌లకు అద్దెకు బట్టలు సప్లై చేసే వారి వద్ద నుండి నాలుగు జతల పోలీస్ యూనిఫామ్ అనగా (తరువాయి 4లో...)






# సర్వేపల్లి, జాఫర్ కాలువల గట్టున్న ఇళ్లకు ఎటువంటి ప్రమాదం లేదు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)**

నెల్లూరు నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదలఇళ్లను ఎటువంటి పరిస్థితిలో తొలగించబోమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నగరంలోని 16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని పింఛన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మీడియానుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం ను ప్రజలకు అందిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 64 లక్షల మందికి పెన్షన్లను అందజేసేందుకు ఏడాదికి 32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.



అదే సమయంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయా ప్రాంతాల యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడుతుందన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి (తరువాయి 4లో...)



# పొదిలి మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య ఆకస్మిక మృతి

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిశంబర్ 31)** పొదిలి మాజీ ఏఎంసి ఛైర్మన్, కొనకనమిట్ల మండల సీనియర్ టీడీపీ నాయకులు చప్పిడి రామలింగయ్య మంగళవారం సాయంత్రం గుండెపోటుతో పొదిలిలోని ఆయన నివాసంలో అకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన నాటి నుంచి కొనకనమిట్ల మండల పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడిగా నిలిచారు. పార్టీలో ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ఆయన ముందుండే వారు. ఆయన లేని లోటు పార్టీకి తీరదని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. ఆయన మృతికి కొనకనమిట్ల, పొదిలి మండలాల్లోని పార్టీ నాయకులు, స్నేహితులు, బంధుమిత్రులు ఆయన మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్వగ్రామమైన చినమనగుండంలో రేపు ఆయన మృత దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచుతామని, అనంతరం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అద్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, ఇతర పార్టీ నేతలు, పొదిలి మండల నాయకులు, కార్యకర్తలు, ఆయన మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# పేదల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం






నెలలకు ఒకసారి వచ్చి పెన్షన్ తీసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. సుంకిరెడ్డి పాలెంలో 2014-19 కాలంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రం నిర్మాణ పనులను గత ప్రభుత్వం నిలిపివేసిందని, వాటిని ప్రస్తుతం తామే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. స్వంత ఇళ్ళు లేనివారికి తక్షణమే వాటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేసించినట్లు తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామని, పేదల సేవలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్.డి.ఓ. కేశవర్ధన్ రెడ్డి, డి.ఆర్.డి.ఏ. పి.డి. రవి కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, ఎంపిడిఓ నాగేశ్వర రావు, తహసిల్దార్ పుల్లారావు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీసుల ఆట కట్టించిన ప్రకాశం పోలీసులు

సిఐ యూనిఫామ్ ఒక జత, ఎస్ఐ యూనిఫామ్ జత, కానిస్టేబుల్ యూనిఫామ్ ఒక జత, అలాగే మహిళా కానిస్టేబుల్ బట్టలు ఒక జత అద్దెకు తీసుకొని గత ఏడాది డ్డిఎంబర్ 29వ తేదిన ఉదయం ఒంగోలు నందలి ముద్దాయి శ్యాం కుమార్ రూమ్ వద్దకు చేరుకున్నారు. పథకంలో భాగంగా శ్యామ్ కుమార్ ఫిర్యాదిని సాయంత్రం నాలుగున్నరకి తన రూమ్ దగ్గరకు వస్తే ఇవ్వాల్సిన బాకీ డబ్బులు చెల్లిస్తానని చెప్పగా, అతని మాటలు నమ్మి ఫిర్యాది సాయంత్రం నాలుగున్నర గంటలకు ముద్దాయి రూమ్‌కి వస్తాడు. అయితే అదే సమయానికి అంతకుముందే శ్యామ్ కుమార్ విజయవాడ నుంచి తనకు తెలిసిన యువతని పని ఉంది రమ్మని పిలిపించగా ఆమె వచ్చి అద్దె రూమ్‌లో ఉంటుంది. కాసేపు తర్వాత ఫిర్యాది వాష్ రూమ్‌కి వెళ్లి వచ్చేసరికి, పథకం ప్రకారం పోలీస్ యూనిఫామ్ నలుగురు ఒక్కసారిగా వచ్చి ఫిర్యాదిపై దాడి చేసి నువ్వు ఆ అమ్మాయిని రేప్ చేసినట్టుగా కేసు పెడతామని, అలాగే వారి వెంట తెచ్చిన తెల్లని పేస్ పౌడర్ ప్యాకెట్లను డ్రగ్స్ ప్యాకెట్లుగా చెప్పి, డ్రగ్స్ కేసు పెడతామని బెదిరించి, ఫిర్యాది వద్ద ఉన్న బంగారు ఉంగరాన్ని వారిలో ఎస్ఐ యూనిఫాం వేసుకున్న శ్రీశైలం బలవంతంగా లాక్కుని, ఫిర్యాదికి బట్టలూడదీసి, అదే విధంగా ఫిర్యాదికు నమ్మకం కలిగేలా ముద్దాయి శ్యామ్ కుమార్ బట్టలు కూడా తీసి వీడియోలు తీసి, తమకు కోటిన్నర డబ్బులు ఇవ్వాలని, లేకుంటే కేసులు పెట్టి జీవితాంతం జైల్లో పెడతామని, ఈ వీడియోలు మీ బంధువులకి ఫ్రెండ్స్‌కి మరియు సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు తెమ్మని పంపారు. దాంతో ఫిర్యాది భయపడుతూ ఇంటికి వెళ్లి మరుసటి దినం ఇదంతా పథకం ప్రకారం తన డబ్బులు ఎగ్గొట్టడానికి శ్యామ్ కుమార్ చేశాడని గుర్తించి తగు చర్య నిమిత్తం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చాడు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాలూకా సిఐ అజయ్ కుమార్ వారి సిబ్బందితో స్పెషల్ టీములు ఏర్పాటు చేసినారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి ముద్దాయిలను గత ఏడాది డిసెంబర్ 31న ఒంగోలులోని సంఘమిత్ర ఫ్లైఓవర్ వెనుక వైపు నిందితులు చలగర్ల సాయి శ్యాం కుమార్, నిమ్మల విజయలక్ష్మి సందాపురం శ్రీశైలం, అంబర్‌పేట శ్రీలక్ష్మి, కొక్కిరపాటి దుర్గా ప్రసాద్, దోర్నాల వినోద్ కుమార్, దోర్నాల శ్రీశైలంలను అరెస్టు చేశారు. ఫిర్యాదుదారు యొక్క బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. నేరానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలుకా సిఐ కె అజయ్ కుమార్, ఎస్ఐ జి కృష్ణ పావని, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుళ్లు కేశవ, రవి, గురవయ్య, జయలక్ష్మిలను ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు.



# రాబోయే రోజులు మనవే ఏ ఒక్కరు అధైర్య పడవద్దు

## రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 31)**

రాష్ట్రంలో ఏ ఒక్కరు అధైర్య పడవలసిన అగత్యం లేదని రోజులు మనవేనని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ముందుగా రాష్ట్ర ప్రజలకు ఆయన ముఖ్యంగా నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు. స్వర్ణాంధ్ర సుభిక్ష పాలన కేవలం జగనన్నకు మాత్రమే సాధ్యమవుతుందని అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టిన ప్రభుత్వంపై ఈపాటికి ప్రజల విశ్వాసం సన్నగిల్లిందన్నారు. రోజులు మనవే అని మంచి రోజుల కోసం ఎదురు చూద్దామని అందుకు ప్రజా నాయకుడు జగనన్న ప్రజల వెంట ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రామలింగాపురం బిజెపి మండల అధ్యక్షుడిగా అడపాల మదన్ సాయిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)**

రామలింగాపురం మండల బిజెపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ భాస్కర్ గౌడ్ మరియు మండల ఆర్ వో యరబోలు రాజేష్ మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి, కిరణ్ కుమార్ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో అడపాల మదన్ సాయిరెడ్డిని ఏకగ్రీవంగా రామలింగ పురం మండలం (1,2,12,17,18,19) డివిజన్ల అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ , మండల ఇన్చార్జి దాసరి రాజేంద్రప్రసాద్, మాజీ మండలాధ్యక్షుడు చిలకపాటీ శ్రీనివాసుల, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిణి, చిలకల ప్రవీణారెడ్డి, గంటా విజయశ్రీ, సుమతి, సుబ్బారావు, మురళి, రాధాకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డి, నారాయణ, వినోద్, ముని, సురేష్, లోకేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుంది



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 31)**

రాష్ట్రంలో 64 లక్షల మందికి 2717 కోట్ల రూపాయల పింఛన్లు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 4వేల రూపాయల చొప్పున తమ ప్రభుత్వం పింఛన్లు పెంచి ఇస్తుందన్నారు. ఒంగోలు నగరంలోని గోపాల్ నగర్ ఎక్స్టెన్సన్‌లో దామచర్ల లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి సామాజిక భద్రత పింఛన్లు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 2 లక్షల 25 వేల 438 మందికి 122 కోట్ల 78 లక్షల 64వేల 500 రూపాయలు ప్రతినెలా పింఛన్ల రూపంలో ఇస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 32వేల 160 మందికి 13 కోట్ల 81 లక్షల 6వేల రూపాయలు పింఛన్ల కింద ఇచ్చినట్లు దామచర్ల వివరించారు. గత ప్రభుత్వం 10 రోజులకో, 15 రోజులకో ఇష్టారాజ్యంగా పింఛన్లు ఇచ్చిందని, తమ ప్రభుత్వం 1 వ తేదీ పింఛన్లు ఇస్తుందని, ఆ రోజు సెలవు వస్తే ముందు రోజే పింఛన్లు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి, జాఫర్ కాలువల గట్టునున్న ఇళ్లకు ఎటువంటి ప్రమాదం లేదు

హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నెల్లూరు నగర పరిధిలో 46,383 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గతానికి ఇప్పటికీ గణనీయంగా వచ్చిన మార్పును ప్రజలందరూ చూస్తున్నారన్నారు. నగరంలో పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ, మంచినీటి వసతి సౌకర్యాలను తొందర్లోనే పూర్తి చేస్తామన్నారు. నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదలఇళ్లను ఎటువంటి పరిస్థితుల్లో తొలగించమని, పేదఇంటి నుండి ఈ స్థాయికి వచ్చిన తనకు వారి సాధక భాదలు పూర్తిగా తెలుసునన్నారు. కొందరు చేస్తున్న ఇటువంటి అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రజలను మంత్రి కోరారు.





# టిడిపి నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 31)**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పామూరు పట్టణంలోని నేషనల్ హైవే 565 లో ఉన్న ఆన్ టీ షాప్ వద్ద కు వచ్చి స్థానిక నాయకులతో టీ తాగుతూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బోయళ్ల నారాయణ రెడ్డి, బైరెడ్డి జయరాం రెడ్డి ,మెంట నరసింహ రావు, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు ,వరికుటి హనుమంతురావు ,కొండిశెట్టి రమణయ్య పాల్గొన్నారు.





# నేడు శ్రీగిరిలో శ్రీవారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)**

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 9 గంటలకు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. అలాగే జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)**

జనవరి 5న విజయవాడ దగ్గర గల కేసరపల్లిలో జరిగే హైందవ శంఖారావం సభని విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కె వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఒంగోలులోని కేశవ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మన దేవాలయాలను మనము రక్షించుకోవాలని, వాటి ఆలనా పాలన హిందువులే చూసుకునే విధంగా చట్టాన్ని చేయాలని ఉద్దేశంతో భారీ ఎత్తున హైందవ శంఖారావం పేరుతో హిందువులందరితో పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. గత కొంత కాలం గా దేవాలయాల పై జరుగుతున్న దాడుల గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. దీనిని గుర్తెరిగి ప్రతి హిందువు కూడా సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ విషయమై ప్రతి గ్రామంలో కూడా ప్రతి హిందువు ఇంటి తలుపులు తట్టి జాగృతం చేసామని ప్రతి ఒక్కరూ కూడా హాజరయ్యేలా జిల్లా వ్యాప్తంగా రవాణా సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి హిందువు ఈ బహిరంగ సభలో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిశంబర్ 31)**

గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అర్ధవీడు మండలం, భోగోలు గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల్లో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరాగిల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చి, వారి సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు. పాస్ బుక్ లో పేరు మార్పులు, ఆన్ లైన్ సమస్యలు, రహదారి సమస్యలు, వంటి సమస్యలను రెవిన్యూ సదస్సులో పరిష్కారం చేసుకోవచ్చునన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఎంపీడీఓ నర్సయ్య, స్థానిక సర్పంచ్, నాయకులు అధికార సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)**

రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 నూతన సంవత్సరం మీ అందరికి శుభం జరగాలని, మీరు మీ కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, రాబోయే నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

# 17వ వార్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 31)

పట్టణంలోని 17 వార్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం ప్రజలకు తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన నాయకులకు కార్యకర్తలకు మొదటగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 2024 సంవత్సరంలో మన రాష్ట్రం ఒక కొత్త చరిత్రను సృష్టించిందని మే నెలలో జరిగిన ఎన్నికలలో విధ్వంసక పాలనకు, అరాచక పాలనకు స్వస్తి పలుకుతూ దోపిడి ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి చంద్రబాబు నాయుడు న్యాయకత్వానికి పట్టం కట్టడం జరిగింది అన్నారు. మరలా తిరిగి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2025 సంవత్సరంలో అమరావతి పునర్నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులను, రాయలసీమ ప్రాజెక్టులను పునర్ నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి మరో చరిత్ర సృష్టించబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజానీకానికి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనుల పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తి ,ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా దివాలా తీసిన రాష్ట్ర పరిస్థితిని చక్కదిద్ది సంపద సృష్టించడానికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ముఖ్యమంత్రి క్యాబినెట్ మంత్రులు అంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ రెడ్ కార్పెట్లకు, భార్గెట్లకు, పరదాల చాటున ఉండకుండా ప్రజలతో మమేకం అవుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అన్యాయాలకు అక్రమాలకు దూరంగా ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను దోచుకోవడానికి గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ ఆక్ట్ చట్టాన్ని రద్దు చేసి ప్రజాప్రభుత్వంగా ప్రజల మన్నలను పొందిన మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ల్యాండు, సాండ్, మైనింగ్ ద్వారా రాష్ట్రాన్ని దోపిడీ చేసిన అరాచక శక్తులకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ దానిలో భాగంగా వృద్ధాప్య పెన్షన్ను 3000 నుండి 4000 కు పెంచడం, వికలాంగులకు 6000 పెన్షన్ను, భర్త చనిపోయిన మరుసటి నెల నుండి వితంతు పెన్షన్ ను అందించడం అదేవిధంగా తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకు కూడా పెన్షన్ అంచించే పథకానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఐదు రూపాయలకే మూడు పుట్ల అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించడం వంటి పనుల ద్వారా ఈ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గతంలో ఉన్న ఇసుక దోపిడీ విధానాన్ని రద్దుచేసి కొత్త ఇసుక పాలసీలను ప్రవేశపెట్టి సొంత వాహనం ఉన్నవారికి ఉచిత ఇసుకను అందించడంతో పాటు లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల జీవితాలలో వెలుగులు నింపి వారికి ఉపాధి కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.గతంలోని కల్తీ మద్యం ఎంతోమంది ప్రాణాలను హరించి,ఎంతోమంది జీవితాలలో చీకటి నింపిన ఆ కల్తీ మద్యాన్ని రద్దు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి అతి తక్కువ ధరకే మంచి మద్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని కల్తీ సారాయి, గంజాయి లేకుండా వాటిని శాశ్వతంగా నిర్మూలించడానికి ఒక ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు . గత ప్రభుత్వంలో ఎన్నో ప్రమాదాలకు కారణమైన గుంతలతో కూడిన రోడ్లను పూర్తిగా కొత్త రోడ్లు నిర్మించడానికి 850 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని ,11వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం ఇప్పటికే 70% పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఉగాది నుండి రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందని అంతే కాకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో పెట్టుబడులు పెట్టడానికి భయపడి వెనక్కి వెళ్లిపోయిన ఎన్నో కంపెనీలు నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి, ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి సుముఖతను చూపుతున్నాయన్నారు. అందులో భాగంగానే టిసిఎస్, గూగుల్ వంటి సాఫ్ట్వేర్ కంపెనీలే కాకుండా ,ఆర్ సెల్ లాంటి అంతర్జాతీయ ఉక్కు కర్మాగారాలు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. 96 వేల కోట్ల రూపాయలతో బిపిసి పెట్రోల్ కార్పొరేషన్ నెల్లూరు ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. గ్రామీణ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణము డ్రైనేజీ మంచినీటి నిర్మాణాల కొరకు ప్రభుత్వం నిధులను కేటాయించడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకోవడం జరిగిందని ఆయన కొనియాడారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, గతంలో అలాంటి పరిస్థితులు లేవని రైతులు ఖాతాలో డబ్బులు జమ కావడానికి మూడు నాలుగు నెలల సమయం పట్టేదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఆయన అన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గడిచిన ఆరు నెలల్లో మాచర్ల నియోజకవర్గం లో 300 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు. జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలోనే వరకపొడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తారని, మాచర్ల నియోజకవర్గం లోని సమస్యలను పరిష్కరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎటువంటి దోపిడీ దౌర్జన్యాలు లేని ఈ మంచి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరుకున్నారు.

## ప్రజలకు మంచి చేయడమే ఎన్డీయే కూటమి లక్ష్యం

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిశంబర్ 31)

గిద్దలూరు పట్టణం, 2వ వార్డు, రాజానగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణిలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి నెలలో ఇచ్చే పెన్షన్ ని ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ఏకైక సీఎం మన నారా చంద్రబాబు నాయుడు అని సంతోష భావం వ్యక్తం చేశారు. పెన్షన్ దారులకు ఇది ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలంతా ఆనంద భావం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని, రాష్ట్రంలో పాలన సాగిస్తున్నది ప్రజలకు మంచి చేసే మంచి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమీషనర్ వెంకటదాసు, ఎంపీడీవో చెన్నారావు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, సచివాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు నమోదు చేయించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిశంబర్ 31)

మండల వ్యవసాయ అధికారి కే నీరజ అధ్యక్షతన మంగళవారం మండలంలోని ఉమ్మడివరం, పాతఅన్నసముద్రం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని సూచించారు. ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వలన ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇకపై ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి అందవలసిన పథకాలు అందుతాయి అని తెలిపారు. దీనికోసం రైతులందరూ ఆయా గ్రామాలలోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రిజిస్ట్రేషన్ చేపించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ పథకాలను మరియు రాయితీలను అందజేయడం చాలా సులభతరం అవుతుంది. అంతేకాకుండా నకిలీ లబ్ధిదారులను కూడా గుర్తించి ఏరివేయడం జరుగుతుంది. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాలలోని వివిధ రకాల పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 31)

పామూరు ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## ఏపీటీఎఫ్ 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, డిశంబర్ 31)

ఏపీటీఎఫ్ 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారులు కె కాశయ్య, సిహెచ్ రమణారెడ్డి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వరశర్మ, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్వి ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు ఎన్‌సీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 31)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో బి.మాల్యాద్రి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ. చేగిరెడ్డి తులసమ్మ ,జడ్పిటిసి. కొత్తపల్లి.జ్యోతి, సర్పంచి రజిని రిబ్బన్ కటింగ్ చేసి వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించగా, మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాల ప్రాజక్టులను అందరూ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ రహిత జీవన విధానానికి అనుసంధానంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ ప్రాజక్టు నమూనాను ముఖ్య అతిథులు ప్రశంసిస్తూ మానవాళి మనుగడకు, విజ్ఞాన శాస్త్ర విస్తరణకు పర్యావరణ పరిరక్షణ అనివార్యమని, విజ్ఞాన శాస్త్రం, మనిషి జీవన ప్రమాణాలు పర్యావరణ సమతుల్యతతో ముడిపడివుంటాయని,మార్గదర్శక గురువు సత్య రామారావును ప్రత్యేకంగా అభినందించారు. వాహన ప్రయాణాలను అప్రమత్తం చేస్తూ జంగంగుంట్ల జడ్పి హై స్కూల్ విద్యార్థులు తయారు చేసిన ట్రాఫిక్ సెన్సార్ ప్రాజక్ట్ ప్రధమ స్థానంలో నిలువగా,కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన డ్రైనేజ్ క్లీన్ ద్వితీయ స్థానం,తురిమెల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన బజర్ గేమ్ తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈవో మాల్యాద్రి మాట్లాడుతూ ఆలోచనలు ఆవిష్కరణలకు నాంది అనీ,ప్రాజక్టులు మానవాళి జీవన జాగృతికి అద్దం పట్టేలా, ఉపయుక్తంగా వున్నాయని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి బి మాల్యాద్రి, సిఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 31)

కంభం గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక 54వ పోలింగ్ కేంద్రంలో జుమ్మా మసీద్ సెంటర్ జిల్లా మసీద్ పరిధిలో తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్..హుస్సేన్ (దాదా) మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని పింఛన్దారులు తెలిపారని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ఏదైనా దురదృష్టవశాత్తు భర్త పింఛన్ తీసుకుంటూ మరణిస్తే మరుసటి నేల లో భార్యకు ఇచ్చే విధంగా కూడా కూటమి ప్రభుత్వం పింఛన్దారులకు అవకాశం కల్పించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగూర్ అలీ ఖాన్, సయ్యద్ ఖాసిం, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

## గొబ్బూరు, దేవరాజుగట్టులలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 31)

మండలంలోని మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి, గొబ్బూరు, దేవరాజు గట్టు రైతు సేవా కేంద్రం, రైతు పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి శనగ పంటను సందర్శించారు. శనగ పంటలో ప్రస్తుతం శనగపచ్చ పురుగు ఎక్కువగా ఆశించి పంట నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ పురుగు నివారణకు వేసవికాలం లోతు దిక్కులు చేసుకోవాలని. శనగలు అంతర పంటగా ఆవాలు మరియు ధనియాలు 8:2 వేసుకోవాలని. లేక రైనాక్సి ఫైర్‌ను 2ఎంఎల్ లేక స్పైనో సాడ 0.2ఎంఎల్‌ను 10-15 రోజులో వ్యవధిలో పిచికారి చేయాలని వివరించారు. అదేవిధంగా అక్కడున్న గ్రామ వ్యవసాయ సహాయలుకులకి ప్రతి ఒక రైతుకి ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు చేసుకోవడానికి రైతులు కచ్చితంగా తమ పంట పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ డాక్యుమెంట్స్, కౌలు రైతులు అయితే కవులు కార్డు, తీసుకొని రావాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామంలో దండోరి వేపించి చెప్పారు. ఈ పంట అనేది ప్రతి ఒక్క రైతు పొలంలోకి వెళ్లి రైతు ఫోటో దిగి ఆన్లైన్లో చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాలకైనా ఈ పంట లో నమోదయి ఉండాలని చెప్పారు. పొగాకు పంటను సందర్శించడం జరిగింది. అదేవిధంగా జాతీయ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్- అగ్రి స్టాక్ ప్రాజెక్ట్ పేరిట ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభం ఇచ్చారు ఇది రిజిస్ట్రేషన్ వలన యూనిక్ కోడితో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి సబ్సిడీలు, రుణాలు, పంటల బీమా వంటి పథకాలను ఈ కోర్టుతో అనుసంధానం చేస్తారు. ఫామర్ రిజిస్ట్రేషన్ యూనిఫైడ్ ల్యాండ్ ఏపీఐ, ఆధార్ బేసిడ్ అతంటికేషన్, పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ అనుసంధానం చేస్తారు. కౌలు రైతులతో పాటు భూమిలేని కూలీలకు సైతం ఆధార్ నంబర్లు ఆధారంగా రిజిస్టర్లో పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ ఐడి లను ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింక్ తో కూడిన ఆర్థిక సేవలు పొందవచ్చు. పంటలనుకు కనీస మద్దతు ధర పొందేందుకు కూడా ఈ ఐడి ఉపయోగిస్తారు. ఈ ఐడి సహాయంతో దేశంలో ఎక్కడ ఉంచేనైనా రైతులు రుణాలు అర్హత, రుణ బకాయిలు, ప్రభుత్వ పథకాలు జమ వంటి వివరాలను క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా చేస్తారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభమవుతుంది. ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతు సేవ కేంద్ర సిబ్బంది రిప్లై డేటా ఆధారంగా రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు చేసి యుసిలు కేటాయిస్తారు. వాటిని తహసీల్దార్‌లు అప్రూవల్ చేస్తారు. రైతులు లేవా నేత్తే అభ్యంతరాలను మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కరిస్తారు. జిల్లా, మండలాలు, గ్రామాల వారీగా రైతులు రిజిస్ట్రేషన్‌ని చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



# 7వ తేదీ వరకు ఎస్సీ కులాల జాబితా సవరణ సద్వినియోగం చేసుకోండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించేందుకు ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐఏఎస్ ఆధ్వర్యంలో నియమించిన సంగతి విధితమే. దీనిలో భాగంగా రాష్ట్రంలో అన్ని గ్రామ సచివాలయాలలో, ఎస్సీ కులాల జాబితా వివరాలను పొందుపరిచారని, ఆ జాబితాలో తప్పొప్పులను సవరణ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 265 ద్వారా

## కొమ్ము సుజన్ మాదిగ

కులాల సవరణకు జనవరి 7 వరకు పొడిగించారని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళవారం ఒంగోలులోని స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కులాల జాబితాలో తప్పులు తడకగా ఉందని, దీనిని సవరించుకోవటానికి సమయం పెంచాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి తో పాటుగా, వివిధ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ-మెయిల్ ద్వారా మరియు పత్రికా ప్రకటనల ద్వారా , తీసుకువెళ్లడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టి నెంబర్ 265 ద్వారా జనవరి నెల 7వ తేదీ వరకు సవరణలు సమయాన్ని పొడిగించారని, ఈ తేదీలోగా రాష్ట్రంలోని ప్రతి సచివాలయంలో ఉన్న ఎస్సీ కులాల జాబితాలను పరిశీలించుకుని, ఆ జాబితాలో కులం పేరు, మతం పేరు తప్పొప్పులుగా నమోదైతే వెంటనే సరి చేసేందుకు అర్జీలు స్థానిక తాహసిల్దార్,వీఆర్వో లేదా, గ్రామ సచివాలయ సెక్రెటరీ, డిజిటల్ అసిస్టెంట్లకు అందజేయాలని సుజన్ మాదిగ తెలియజేశారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుంటే భవిష్యత్తులో రిజర్వేషన్ ఫలాలు మీ కుటుంబాలకి దక్కకుండా పోతాయి అని, 30 ఏళ్లుగా మాదిగల చేసిన పోరాటానికి చివరి దశగా కులగననను ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తుందని, ఈ గణనలో తప్పనిసరిగా మీ కులం పేరు, మతం పేరు సరిగా ఉన్నాయా లేదో చూసుకొని, సవరించుకుంటే భవిష్యత్ తరాల్లో ఎస్సీ వర్గీకరణ ద్వారా అందే రిజర్వేషన్ ఫలాలను తప్పనిసరిగా పొందుతారని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి తో పాటుగా పలు సంఘాల విజ్ఞప్తి మేరకు సవరణలు చేసుకునే వెసులుబాటును ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి, అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులుతో పాటుగా రాష్ట్రస్థాయి అధికారులకు మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి బాలాజీరావు, సురేష్, తేళ్ల జయరాజ్, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఉద్యోగుల సంక్షేమ సంఘం, ప్రకాశం జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)

ప్రకాశం జిల్లా వడ్డెర ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025వ సంవత్సర నూతన క్యాలెండర్ను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మంగళవారం ఆవిష్కరించారు. మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వడ్డెర ఉద్యోగుల సంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వడ్డెర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి రవికుమార్, కార్యనిర్వాక అధ్యక్షులు దేరంగుల వెంకటేశ్వర్లు, గుంజి రాంబాబు, చల్లా రవి, తమ్మిశెట్టి చిన్నయ్య, మహిళా అధ్యక్షురాలు తన్నీరు సుజాత, గుంజి రవితేజ, తమ్మిశెట్టి శివతేజ, పల్లపు శేషు, కుంచాల రాంబాబు, చల్లా శ్రీనివాస్, దేరంగుల నరసింహమూర్తి పాల్గొన్నారు.

## వీఆర్ హైస్కూల్‌కు పూర్వ వైభవం తీసుకు వస్తాం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)

నేను కూడా 6 నుంచి 10వ తరగతి వరకు ఇక్కడే చదువుకున్నాను. రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్ గా వీఆర్ హైస్కూల్ చేస్తాం. 2 వేల మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాతో పాటు అన్ని సౌకర్యాలు ఉచితం. రాష్ట్రంలో నాలుగు ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో స్కూల్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ అంగీకరించారని రాష్ట్ర మునిసిపాల్,అర్బన్ డెవలెప్ మెంట్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం నెల్లూరు నగరంలోని వీఆర్ హైస్కూల్‌ను మంత్రి సందర్శించారు.అనతంరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరంలో స్కూల్,జూనియర్ కాలేజ్‌లను అందించేందుకు విద్యాశాఖ మున్సిపల్ శాఖలు సంయుక్తంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నాయని వెల్లడించారు. గతంలో తాను వీఆర్ హైస్కూల్లో ప్రారంభించిన రెసిడెన్సీల్ కాలేజ్ లో పేద వర్గాలకు చెందిన దాదాపు 300 విద్యార్థిని విద్యార్థులు చదువుకున్నరని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెసిడెన్సీల్ కాలేజ్ మూసివేసిందని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, టీడీపీ నాయకురాలు టీ.అనూరాధ, విజేత తదితరులు పాల్గొన్నారు.

## తీసుకున్న రుణాలు వంద శాతం రికవరీ ఉండాలి

### కొండేపి ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాణ్

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, డిసెంబర్ 31)

స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య 18వ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండేపి ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి మహిళ స్వయం ఉపాధి ద్వారా లక్షాధికారి కావాలని బ్యాంకు రుణాలు, స్త్రీనిధి వానుట్ , ఎస్ సి, ఎస్ టీ, కులంలోని సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు అంద చేయబడుతుందని, తీసుకున్న రుణాలు 100% రికవరీ ఉండాలని తెలిపారు. ఏపీఎం ఎల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ సంఘాలు ప్రతి నెల తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ సంఘం పుస్తకం నిర్వహించాలన్నారు. అనంతరం 2023-24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ రిపోర్ట్ సభ్యులకు చదివి వినిపించిన తరువాత మండల సమాఖ్య అధ్యక్షురాలిగా కొండ్రు నవనీతమ్మ,ఉపాధక్షురాలిగా కొత్తపల్లి రమాదేవి, కార్యదర్శి గా సోముల వెంకటలక్ష్మమ్మ, సహా కార్యదర్శి గా కొండ్రు కొండమ్మ,కోశాధికారిగా మండేల మరియమ్మ, ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. తరువాత యల్ సి శ్రీనువాసరావ్ వారిచేత ప్రమాణం చేయించారు. అనంతరం గతములో పని చేసి బదిలీ పై వెళ్లిన సిబ్బంది కి సన్మానం చేయడం జరిగింది. అనంతరం 2025 నూతన సంవత్సరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యల్ సి శ్రీనువాసరావు సీసీలు ఎజ్రా, కళ్యాణి, రామయ్య, అకౌంటెంట్ రజని, గ్రామ సంఘం పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.





## రామాయపట్నం, పెదపట్టపుపాలెం చాకిచెర్ల హైస్కూల్లో స్టూడెంట్ అడ్మిషన్ క్యాంపైన్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 31)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం అధ్యాపక బృందం రామాయపట్నం, పెద పట్టపుపాలెం, చాకిచర్ల హైస్కూల్స్ నందు స్టూడెంట్స్ అడ్మిషన్ క్యాంపైన్ నిర్వహించి ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకతను వివరించారు. ఎంపీసీ,బైపీసీ, సీఈసీ, హెఈసీ గ్రూప్ లు అందుబాటులో వున్నట్లు, సైన్స్ విద్యార్థులకు ఇంగ్లీష్ , తెలుగు మీడియం లు వున్నట్లు, సైన్స్ విద్యార్థులకు బోటనీ, జువాలజి, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టీకల్స్ ల్యాబ్స్ అందరికీ కెరీర్ గైడెన్స్, ఎన్ఎస్ఎస్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్, ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి క్లాసులో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ద్వారా శిక్షణ, ఉదయం ,సాయంత్రం స్టడీ హవర్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. లైబ్రరీ ద్వారా విద్యార్థులకు అకడమిక్ బుక్స్ తో పాటు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేలా తర్ఫీదు ఇస్తున్నట్టు తెలిపారు. బాల, బాలికలకు వేర్వేరు టాయిలెట్స్ ఫెసిలిటీ ఉన్నట్లు తెలిపారు. గేమ్స్‌లో జిల్లా, జోనల్ లెవెల్స్ లో శిక్షణ ఇప్పించి పోటీలలో పాల్గొనేలా ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు గారపాటి గోపీ చంద్ ప్రకాష్, కామర్స్ అధ్యాపకులు ఎస్.జ్యోతి, కెమిస్ట్రీ అధ్యాపకులు టి.సుభాషిణి, తెలుగు అధ్యాపకులు కె. మాధవరెడ్డి, జువాలజి అధ్యాపకులు కె. వెంకటేశ్వర్లు, మ్యాథ్స్ అధ్యాపకులు వై. మల్లికార్జున పాల్గొన్నారు. గత సంవత్సరం 2023-24 లో ఇంటర్మీడియట్ లో రెండవ సంవత్సరం 100%, మొదటి సంవత్సరం 91% ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులను జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉలవపాడులో చేరాలని కోరారు.



## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ల

(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 31)

ఈ నూతన సంవత్సరంలో పట్టణ ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా, క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, 2025 సంవత్సరంలో మీ అందరికి మంచి జరగాలని, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలని, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో మనమందరి కుటుంబాలలో సంక్షేమం తోడ్పాటు అందుతాయని కోరుతూ మరొక్కసారి మీ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాసిపోగు బాబు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 31)



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని మాసిపోగు బాబు అన్నారు.

## నీలగిరి సంఘం మండలం బిజెపి అధ్యక్షులుగా మల్లి రవి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నీలగిరి సంఘం (34,35,36,37,38) డివిజన్ల మండలాధ్యక్షులుగా రెండోసారి మల్లి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లీ రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను రెండోసారి కూడా మండలాధ్యక్షుడుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తన ఎంపికకు సహకరించిన మండలంలోని బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంపులూరు భాస్కర్ గౌడ్ , ఓబీసీ జిల్లా అధ్యక్షులు యాకసిరి పణి రాజు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు రాజేంద్రప్రసాద్, రాహుల్, రమేష్, రాజేష్, రాజశేఖర్,మల్లిఖార్జున్ ,మధు,ప్రదీప్, వెంకట స్వామి,నారాయణ, గురవయ్య,కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు నేదురుమల్లి దూరం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)



ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. రామ్ కుమార్ రెడ్డి గారి బావమరిది అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైన నేపథ్యంలో ఆయన న్యూ ఇయర్ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకలు నేదురుమల్లి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. వాకాడులోని ఆయన స్వగృహం వద్దకు వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గం వ్యాప్తంగా నేదురుమల్లి అభిమానులు, పార్టీ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చేవారు. కాగా ఆయన సమీప బంధువు హఠాన్మరణం ను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది జనవరి ఫస్ట్ వేడుకలు రద్దు చేసుకున్నట్లు నేదురుమల్లి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలుకు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 31)

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డేగా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని దారపనేని పేర్కొన్నారు.



## ఎటువంటి బొకేలు, కేకులతో రావద్దు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)

భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి సంతాపంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 డిసెంబర్ 26 నుండి 2025 జనవరి 1 వరకు ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించినందున, వివిధ శాఖల జిల్లా అధికారులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ఖచ్చితంగా, ఎలాంటి ఆటంకం లేకుండా పాటించాలని జిల్లా కలెక్టరేట్ అధికార వర్గాలు పేర్కొన్నారు. అలాగే ఒకటో తేదిన నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు గాని, కలెక్టర్ వారి వద్దకు గాని అధికారులు, ఇతరులు ఎటువంటి బొకేలు, కేకులతో రావద్దని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## స్వర్గీయ కోటపాటి రామ్మోహన్‌రావుకు ఘన నివాళులర్పించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 31)
బొట్ల గూడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సైనికుడు ఐ టి డి పి కోఆర్డినేటర్ మృదుభావి కోటపాటి రామ్మోహన్ రావు మంగళవారం పొద్దున స్వర్గీయులు అయ్యారు . ఆయన పార్థివ దేహాన్ని పరామర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు . వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు , కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాదవ శ్రీనివాసులు, మండల పట్టణ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ బహుమతి సాధించిన భీమవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 31)
ఉలవపాడు గవర్నమెంట్ హై స్కూల్లో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో గ్రూప్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ భీమవరం విద్యార్థినిలు డి.అనురాధ , టి తేజస్విని లు ప్రదర్శించిన "సేవ్ ఎన్విరాన్మెంట్"ప్రాజెక్టుకు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. వ్యక్తిగత విభాగంలో జడ్పీహెచ్ఎస్ భీమవరం విద్యార్థి డి జాన్ ప్రదర్శించిన మంకీ గన్ ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు గారు విద్యార్థులను, బయోలాజికల్ సైన్స్ అసిస్టెంట్ మేడికొండ భాస్కరరావుకు, ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్ మాలకొండ ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు శ్రీధర్ మస్తాన్ వ లి , హేమలత మేడం ,పి ఈ టి సుబ్బారావు అన్నారు. జనవరి మూడో తేదీ నెల్లూరులో జరిగే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కూడా విద్యార్థులు మంచి ప్రతిభను ప్రదర్శించి బహుమతి అందుకోవాలని హెచ్ఎం శు భాకాంక్షలు తెలిపారు.

## ఏకసభ్య కమిషన్‌ను రద్దు చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 31)
కందుకూరు సబ్ కలెక్టర్‌ను కలిసి ఎస్సీ వర్గీకరణ కోసం వేసిన ఏక సభ్య కమిషన్ను రద్దు చేయాలని, సచివాలయంలో విడుదల చేసిన ఎస్సీ లిస్టులో ఉన్న తప్పులను సరిచేసి ఎస్సీ వర్గీకరణ ఆడిట్‌ను మళ్లీ కొత్తగా చేయాలని పలువురు సబ్ కలెక్టర్‌ను కోరారు. అభ్యంతరాలకు, కొత్త చేర్పులకు సమయాన్ని కేటాయించాలని చాకిచెర్ల శ్రీనగర్ పెద్ద మాలలు తాటితోటి రవికుమార్, సుదర్శి చెన్నకేశవులు, ధన్నాసి సుబ్బరాయుడు, డోల కొండయ్యలు సబ్ కలెక్టర్‌ను కోరారు.

## పింఛన్ పంపిణీ చేసిన వీఆర్వో



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 31)
కంభం మండలం కందులాపురం గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక 40వ పోలింగ్ కేంద్రంలోని అరఫత్ నగర్‌లో విఆర్ వో దాదాపీరా ప్రభుత్వ ఆదేశానుసారం ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేసారు. ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ చేసినందుకు పింఛన్ దారులు ఆనందం వ్యక్తం చేశారు.

## విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

### ఇంచార్జి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి అమ్మన రాజా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 31)
చిన్నతనం నుంచే విలువలతో కూడిన విద్య క్రమశిక్షణ వలన జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని ఇంచార్జి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి డి అమ్మన రాజా అన్నారు. ఈ నెల 31వ తేదీన ఒంగోలు పట్టణంలోని బాల సదన్ సందర్శించిన న్యాయమూర్తి అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతి సదుపాయాలు, ,భోజన సదుపాయాలను పరిశీలించారు . సంబంధిత దస్త్రాలు, కార్యాలయ నిర్వహణ పరిశీలించారు. మరింత మెరుగైన సదుపాయాల కోసం, వసతుల కోసం మెరుగైన సూచనలు అందించారు. చట్టపరంగా విద్యార్థులకు అవసరమైన న్యాయ సహాయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తుందని తెలిపారు. మానసిక వైద్యుల అవసరం ఉన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ హేమ సుజన, పిల్లల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్, రత్న కుమార్, శేఖర్ కార్యాలయ సూపరింటెండెంట్ జీవిత పాల్గొన్నారు.



## ప్రపంచానికి నీవు ఒక్కడివే...

### కానీ నీ కుటుంబానికి నువ్వే ప్రపంచం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిశంబర్ 31)
కాలం అనేది కాలమాన ప్రకారం తేదీలు మారుతూ ఉంటాయి. అలాగే 2025 వస్తుంది, 2026 వస్తుంది కానీ మన బాధ్యత మన కుటుంబ బాధ్యత దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ 31 మరియు జనవరి 1 వేడుకల్లో పాల్గొని సంతోషంగా జరుపుకోవాలని, ఎటువంటి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి పనులు చేయకుండా తగిన జాగ్రత్తలతో వేడుకలు సంతోషకరమైన వాతావరణం జరుపుకోవాలని అలాగే ఈ వేడుకలు జరుపుకున్నట్టే సంవత్సరం మొత్తం ప్రతిరోజు మీ ఇంట్లో వేడుకలు జరుపుకోవాలని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు తెలిపారు.. కనిగిరి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో అన్నారు.




## ప్రధానోపాధ్యాయులు వరికుంట్ల వెంకటేశ్వర్లకు ఘన సత్కారం

(షణ్ముఖ వెలుగు, కంభం, డిశంబర్ 31)
పట్టణంలోని ఉదయగిరి మల్లికార్జున కల్యాణ మండపంలో మంగళవారం అర్ధవీడు మండలం పాపినేనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరికుంట్ల వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణారావు, కొమరోలు మండలం అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరికుంట్ల వెంకటేశ్వర్లు గత 38 సంవత్సరాలు గా సెకండరీ గ్రేడ్ టీచర్ గా స్కూల్ అసిస్టెంట్ గా ప్రధానోపాధ్యాయులుగా వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులుగా తయారుచేసిన మహానీయుడని కొనియాడారు. మరొక ముఖ్య అతిథి ప్రకాశం గాండ్ల సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా యూత్ కన్వీనర్ రోషన్ బాబు మాట్లాడుతూ వరికుంట్ల వెంకటేశ్వర్లు ఏ పాఠశాలలో పనిచేసిన నిబద్ధతతో పనిచేసి ఎంతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందారని రోషన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘ ప్రధానకార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు, పొదిలి యూనిట్ సహాధ్యక్షులు వరికుంట్ల వెంకటేశ్వర్లు (సరైనోడు), కార్యదర్శి చిట్టెంశెట్టి శ్రీనివాసులు, బంధుమిత్రులు పాల్గొని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.





## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ ఐ బి నరసింహారావు

(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 31)
ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలిసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కంభం ఎస్సై నరసింహారావు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## యుటీయఫ్ 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, డిశంబర్ 31)
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెబ్బా వెంకటేశ్వర్లుచే 2025 నూతనసంవత్సరం సందర్భముగా యుటీ యఫ్ -2025 డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల యుటియఫ్ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 31)
నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 2025వ సంవత్సరంలో ప్రజలంతా ఆనందంగా ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నామన్నారు.





## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిరస్మరణీయులు ఆయనకు భారతరత్న ఇవ్వాలి

### సంస్మరణ సభలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 31)
దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి ప్రపంచ దేశాలలో మూడవ ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా పేరుగాంచే విధంగా కృషి చేసిన కృషీవలుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిరస్మరణీయులని, నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మన్మోహన్ సింగ్ సంస్కరణ సభలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సభకు అధ్యక్షత వహించి షేక్ సైదా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే సమయంలో దేశం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని, ప్రపంచ ఆర్థిక మద్యంలో చిక్కుకొని విల,విలాడుతున్న తరుణంలో మన్మోహన్ సింగ్ అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల సరసన నిలిపిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని ఆయన కొనియాడారు. మన్మోహన్ సింగ్‌కి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆయన తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు, ఆహార భద్రత చట్టం, సమాచార హక్కు చట్టం, ఆధార్ కార్డు లాంటి ఎన్నో వినూత్న పథకాలు దేశ ప్రజలకు ఉపయోగపడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వతహాగా ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక బాధ్యతలు నిర్వహించి దేశానికి అమూల్యమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గ్రామీణ పేదల కోసం కరువు పనులు చేపట్టి గ్రామీణ కార్మికులకు శ్రామికులకు చిన్న కారు సన్నకారు రైతులకు ఉపాధి కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్ మాట్లాడుతూ దేశంలో లౌకిక వ్యవస్థ కాపాడటం కోసం మన్మోహన్ సింగ్ విశేషమైన కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్సేల్ అధ్యక్షులు సుదర్శన రవి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమకుర్తి సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలకపల్లి బుజ్జి, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, వేణు రాజు, మహేష్, డి. కోటేశ్వరరావు, శేఖర్, వలి, అంకబాబు, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 31)

2025 నూతన సంవత్సరం మీ అందరికి శుభం జరగాలని, మీరు మీ కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, రాబోయే నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు టీడీపీ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన టిడిపి నాయకులు హాజీ గౌస్



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 31)

పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా పామూరు పట్టణ టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్ మంగళవారం పింఛన్లను పంపిణి చేశారు. నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందే కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశామన్నారు. ఉదయం 10 గంటలకే పామూరు సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్దాప్య వితంతు పింఛన్ దారులకు 4వేలు వికలాంగులకు 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాజా రంతుల్లా మాజీ ఏఎంసీ డైరెక్టర్ మౌలాలి ఫత్తు మస్తాన్ టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కాసును అభినందించిన ఎమ్మెల్యే కందుల




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 31)

కాసు చారిటబుల్ ట్రస్టు స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యన్ ఆర్ ఐ కాసు వెంకటేశ్వరరెడ్డి అభినందనీయుడని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే కందులను కాసు కలిసి కాసు చారిటబుల్ ట్రస్టు తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు 6 లక్షలు విలువ చేసే 3 సెంట్ల భూమిని విరాళంగా ఇచ్చారు. అలాగే వెలుగొండరాయుడుపల్లి నూతన రామాలయం నిర్మాణానికి ఒక లక్షా 11 వేల రూపాయలు అందజేశారు. అంతే కాకుండా వెంగలపల్లి లో నూతన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఒక లక్షా రూపాయలను, గొట్లగట్టు కేజీబీవీ పాఠశాలలో రూ.15 వేలు విలువ చేసే పలువురు దేశభక్తి నాయకుల ఫోటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కాసు చారిటబుల్ ట్రస్టు తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలని కోరుతూ కాసును ప్రత్యేకంగా అభినందించారు.

## యర్రగొండపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 31)

యర్రగొండపాలెం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయల్ పేటలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని మంగళవారం పింఛన్లను పంపిణి చేశారు. నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందే కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశామన్నారు. ఉదయం 10 గంటలకే యర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్ధాప్య, వితంతు, పింఛన్‌దారులకు 4వేలు వికలాంగులకు 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీపీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి, టీడీపీ కూటమి నాయకులు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మస్తాన్ వలి, ఒంగోలు ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలందరూ ఆనందంగా, క్షేమంగా ఉండాలి

### యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 31)

ఈ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా, క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. 2025 సంవత్సరంలో మీ అందరికి మంచి జరగాలని, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మనమందరి కుటుంబాలలో సంక్షేమం తోడ్పాటు అందుతాయని కోరుతూ మరొక్కసారి మీ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాను. బుధవారం జరిగే నూతన సంవత్సర వేడుకలలో పార్టీ కార్యాలయానికి శు భాకాంక్షలు తెలిపేందుకు వచ్చే తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు వారి వెంట తెచ్చే బొకేలు, శాలువాలు, దండలను తీసుకురావద్దని, వాటి స్థానంలో వాటికయ్యే ఖర్చుతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు తీసుకువస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 31)

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో యుటిఎఫ్ టీచర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యూనియన్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను అభినందించి తలపాగా తొడిగి, శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం ఉపాధ్యాయునికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, సలహాదారులు జయ చంద్రారెడ్డి, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు సభ్యులు పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)



జాతి, మత, కుల, వర్గ విభేదాలకు అతీతంగా ప్రపంచ ప్రజలందరు నూతన సంవత్సర పండుగను జనవరి 1వ తేదీన ఏంతో ఘనంగా జరుపుకొంటారు. 2025 నూతన సంవత్సరంలో ప్రజలందరు చైతన్యవంతులై మంచి నిర్ణయాలతో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుతున్నట్లు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆకాంక్షించారు. ఈ 2025 నూతన సంవత్సరంలో ప్రకాశం జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, భోగభాగ్యాలు కలగాలని, నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

## గుర్రపుశాల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, డిసెంబర్ 31)

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఉదయాన్నే గుర్రపుశాల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది సమక్షంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశారు. వృద్దాప్య వితంతు పింఛన్ దారులకు 4 వేలు వికలాంగులకు 6వేలు అందించారు. పెంచిన పింఛన్ తో ఉదయాన్నే పింఛన్ లను పంపిణి చేస్తున్నందుకు చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై పింఛన్ దారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు చాట్ల మణి కుమార్ మాజీ సర్పంచులు ముండ్ల దానియేలు, మామిల్ల ఆవులయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మామిళ్ళ యేసయ్య, ముండ్ల అబ్రహం, ముండ్ల మోషే, యేసయ్య, యువ నాయకుడు మామిళ్ళ ఆశయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ కొత్తపల్లి గ్రామంలో పింఛన్‌ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 31)

ఎస్ కొత్తపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఎస్ కొత్తపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది హెల్పర్ అసిస్టెంట్ సౌమిత్రి శర్మ పంచాయతీ కార్యదర్శి రమణ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేశారు. వృద్దాప్య, వితంతువు పింఛన్‌దారులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 అందించారు. పెంచిన పింఛన్ల తో ఉదయాన్నే పంపిణి చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వంపై పింఛన్లు దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమలరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, (రేషన్ డీలర్) కాలంగి సత్యనారాయణ, తిప్పన బోయిన నాగరాజు, తిరుమలరెడ్డి కృష్ణారెడ్డి, తిప్పన బోయిన నాగ విష్ణు, తిరుమలరెడ్డి వెంకటేశ్వరరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## సర్వే గడువు పెంచాలని కోరిన అరుణ్ దీప్

(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 31)



ప్రభుత్వం నిర్వహించిన ఎస్సీ సామాజిక వర్గ సర్వే (హౌస్ హెూల్డ్స్ సర్వే) లో ఎన్నో తప్పులు ఉన్నాయని ఎంతోమందికి కులాల, మతాల కాలమ్స్ దగ్గర తప్పులు నమోదు అయ్యాయి అని తప్పుల సవరణ కోసం ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈరోజు ముగుస్తున్నందున మార్పులు చేసుకోని వేలమంది దళితుల నష్టపోతారని కాబట్టి ప్రభుత్వం మానవతా దృక్పథంతో అభ్యంతరాలు తెలియడానికి మరో 15 రోజులు గడువు పెంచాలని అంతే కాకుండా దళితుల్లో ఈ సర్వే గురించి విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్విహించాలని మంగళవారం ఉదయం అంబేడ్కర్ పరినిర్వాణ్ భూమి సమ్మాన్ కార్యక్రమ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఫోన్ లో కోరినట్లు , లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మీ విజ్ఞప్తిని ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చినట్లు అలాగే, ముఖ్య మంత్రికి,సాంఘీక సంక్షేమ శాఖా మంత్రికి లేఖల ద్వారా కోరామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే ముక్కు ఉగ్రకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 31)

కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మంగళవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని, ప్రజల నుండి ప్రేమాభి మానాలు, మన్ననలు పొందాలన్నారు. భగవంతుడు వారికి అన్ని విధాల అవకాశాలు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.

## కప్పేసిన పొగమంచు ఇబ్బందులు పడిన వాహనదారులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 31)

ఒంగోలు నగరమంతా తెల్లటి పొగ మంచుతో కప్పివేసింది. ఉదయం నుండి తెల్లటి పొగ మంచు ఉండడంతో పనుల మీద బయటికి వచ్చిన వాహనదారులు ఎదురు వస్తున్న వాహనాలు కనపడక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హెడ్ లైట్ వేసుకొని దగ్గరకు వస్తే గాని ఎదురు వస్తున్న వాహనం కనిపించేది కాదు. తెల్లటి మంచుకి 10 గంటల వరకు సూర్య భగవానుడు కనపడలేదు.










On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## రాజుపాలెం, భీమవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 31)

మండల పరిధిలోని కె. రాజుపాలెం, భీమవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోందిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వరి పొలాలని పరిశీలించగా కెఎన్ఎమ్ 16 38 వరి రకం నాటిన నెలరోజులకే వెన్ను తీస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ రకం స్వల్పకాలిక రకం అవడం చేత పంట కాలము 120 రోజులు మాత్రమే, 20 రోజుల నారు నాటుకోవాలి. 30 రోజులు, పైబడిన నారు నాటిన ఎక్కువ రోజులు ఎండ కాయకుండా వాన కురుస్తూ మబ్బులు కమ్మి చల్లటి వాతావరణం వల్ల ఈ విధంగా నాటిన నెల రోజులకే వెన్నుతీస్తుంది. ఇటువంటి అప్పుడు ఒక ఎకరాకు ఒక బస్తా యూరియా నీళ్లు లేకుండా చూసి చల్లాలి, తరువాత రెండు రోజుల వరకు నీరు పెట్టరాదు. మరలా వారం తర్వాత ఇంకో బస్తా యూరియా, అర బస్తా పొటాష్ చెల్లితే ఉన్న వెన్నుపోయి పక్కన కొత్త పిలకలు వచ్చి మామూలుగా వరి పండుతది అని తెలియజేయడమైనది. రైతులు ఈ సూచనను తప్పక పాటించవలెను. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి, రైతుల పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంబెటి ప్రవీణ్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, డిశంబర్ 31)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆదేశాల మేరకు కల్లూరు కండ్రిగ గ్రామంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎంబెటి ప్రవీణ్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు వికలాంగులకు ,చేనేతలకు ,డప్పు ,కార్మికులకు ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేశారు. ముందుగా పెన్షన్లు ఇవ్వడం వలన మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## మర్రిచెట్టు సంఘం ఎస్టీ కాలనీలో నీట మునిగిన ఇల్లు పట్టించుకోని రెవెన్యూ అధికారులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 31)

మండలంలోని కరేడు పంచాయతీలోని మర్రిచెట్టు సంఘం గ్రామంలో గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు మర్రిచెట్టు సంఘంలోని రెండు బజారులో ఉన్న ఇల్లు నీట మునిగిపోయాయి. ఈ పరిస్థితిని గతంలో జరగగా లాకులు దగ్గర ఎక్రా మూటలు వేసి నీరు నిలువ





చేస్తుండటంతో వాటిని తొలగించగా మరి చెట్టు సంఘం నందు నీళ్లు ఉండేది కాదు.ఈరోజు గత ఐదు రోజుల నుండి నీట మునిగిపోయినా పట్టించుకునే వారు లేరు. గతంలో కన్నా లాకులు దగ్గర ఎక్కువ బస్తాలు వేయగా నీరు నిండిపోయి ఉన్నాయి. మా యందు దయ ఉంచి పట్టించుకోగలరని మర్రి చెట్టు సంఘం కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి పార్టీ బలపతం కోసం కృషి చేయాలి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 31)

బిజెపి రాష్ట్ర, జిల్లా ఆదేశాల మేరకు బిజెపి ఎర్రగొండపాలెం మండలం బిజెపి అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మాదాల సూర్యనారాయణను ప్రకటించినట్టుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, మండల ఆర్ఓ ఎనుముల నాగేశ్వరావు ప్రకటించారు. యర్రగొండపాలెం మండల బూత్ కమిటీ మొత్తం 59 గాను 31 బూత్ కమిటీ ని చేయడం జరిగింది. బూత్ కమిటీల అందరూ మండల అధ్యక్షుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో నియోజవర్గ ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరావు మాట్లాడుతూ మండలంలోని బిజెపి పార్టీ బలపతం కోసం కృషి చేయాలని అన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది ఈ పథకాలన్నీ బూతు స్థాయిలో మండల స్థాయిలో సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా కలిసి ప్రతి పేదవానికి రైతందానికి మేలు జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవసోత్ వెంకటేశ్వర్లు నాయక్, ఎస్టీ మోర్చా జోనల్ ఇంచార్జి బిజెపి సీనియర్ నాయకులు భద్రయ్య గౌడ్, ప్రతాప్ రెడ్డి, సూరే ఆంజనేయులు, బూత్ కమిటీ అధ్యక్షులు వెంకట గురువయ్య, పులి వెంకటేశ్వర్లు, నక్క వెంకటేశ్వర్లు, లోకయా, మరియబాబు, నాగార్జున, శివాంజనేయులు, కాశి యోగయ్య, దొంత వెంకటేశ్వర్లు, పెరిమెళ్ళ అశోక్, నాగచారి పెద్దన్న, అశోక్, రామేశ్వర్ అచ్చిరెడ్డి, డేవిడ్, గోవింద్, వడ్లమూడి బ్రహ్మయ్య, సుధాకర్, మస్తాన్‌వలి, దూదేకుల కాశయ్య, జి ప్రభాకర్ నాయక్, మంత్ర నాయక్, సత్యనారాయణ, చంద్రమోహన్, రమేష్, పెద్ద పోగుల మహేష్, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుంది

సామంచి శ్రీనివాస్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)




నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ మాట్లాడారు. కూటమినామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను వివరించారు. ఏడు నెలల కాలంలో 11,000 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందనీ,ఇందుకోసం ?860 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదనంగా, గత ప్రభుత్వ కాలంలో చెల్లించాల్సిన ?1,070 కోట్ల బకాయిలను పరిష్కరించి, రోడ్ల అభివృద్ధికి మరింత నిధులు కేటాయించిందన్నారు.ఈ సంక్రాంతికి 11,000 కిలోమీటర్ల రోడ్లను పూర్తిచేసి ప్రజలకు నూతన రోడ్లపై ప్రయాణించే అవకాశాన్ని అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక ప్రాంతాలకు మాత్రమే రోడ్లను నిర్మించగా, ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాలనూ నగరాలకు అనుసంధానం చేయడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తోందన్నారు,గోదావరి, బనకచర్ల నదులను అనుసంధానం చేయడం ద్వారా కరువు మరియు నీటి ఎద్దడిని నివారించేందుకు ?80,000 కోట్ల భారీ ప్రాజెక్టును కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ నీటిసాధనానికి శాశ్వత పరిష్కారం కానుందని సామంచి శ్రీనివాస్ అన్నారు.గత ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను కాదని స్వార్ధ ప్రయోజనాలకు మాత్రమే పనిచేసిందని విమర్శించారు. ఇకనైనా వైసీపీ నాయకులు తమ తప్పులను తెలుసుకుని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి దువ్వూరు పరశురామ్, కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇండ్ల రాఘవయ్య, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, సీనియర్ నాయకులు జయచంద్ర, బాలకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు పెన్షన్ల పంపిణీ హర్షనీయం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 31)

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అవ్వ తాతలకు తెల్లవారుజాము నుండి ఇవ్వడంతో సంతోష వ్యక్తం చేశారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగా ప్రభుత్వం పెన్షన్లను పంపిణీ చేయడం చాలా హర్షదాయకమని దాని వలన చాలామంది పేద ప్రజలు చాలా ఆనందంగా పండుగ చేసుకుంటున్నారని, అలాగే గత ప్రభుత్వంలో అర్హులైన మరియు పెన్షన్లు మంజూరు అయ్యి డబ్బు రాని వారికి మరియు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు అర్హతను బట్టి వెంటనే మంజూరు చేసి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని చైర్మన్ కోరినారు. పెన్షన్ డబ్బులు పెంచి ప్రతినెల పెన్షన్లు దారులకు పెన్షన్ చేరడం వలన గతంలో కంటే పెన్షన్‌దారులను వారి కుటుంబ సభ్యులు చాలా జాగ్రత్తగా చాలా ప్రేమగా చూసుకుంటున్నారని, కావున పెన్షన్ వారి యొక్క జీవితాలకు భరోసానిస్తుందని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారి మనోహర్, స్థానిక నాయకులు అంజయ్య, మురళీకృష్ణ, గోపాల్, బాలకృష్ణ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## నూతన సంవత్సర వేడుకలకు నెల్లూరు ప్రజా ప్రతినిధులు దూరం

### జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ కీలక ప్రకటన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 31)

మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ డిసెంబర్ 26న స్వర్గస్తులయ్యారు. మన్మోహన్ సింగ్ మరణాన్ని చింతిస్తూ 2024 డిసెంబర్ 26 నుండి 2025 జనవరి 1 వరకు భారత ప్రభుత్వం సంతాపదినాలగా ప్రకటించింది. మాజీ ప్రధానమంత్రి సంతాప సూచికగా పార్టీ ఆదేశాల మేరకు నెల్లూరు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులందరూ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని, ఈ మేరకు పార్టీ అధ్యక్షుని విజ్ఞప్తి మేరకు ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎవరి వద్ద బొకేలు, పూలమాలలు, శాలువాలు అటువంటివి తీసుకోరాదని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు కూడా ఎవరి పార్టీకి వారు ప్రకటన విడుదల చేస్తూ నూతన సంవత్సరం సందర్భంగా తమ దగ్గరికి ఎవరు రావద్దని తాము ఇళ్లల్లో ఉండటం లేదని తెలిపారు. దీంతో వారి వారి ప్రతినిధులను కలుసుకునేందుకు కార్యకర్తలకు వీలు లేకుండా పోవడంతో నిరాశ వ్యక్తం చేశారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 31)

కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి. 2025 కొత్త సంవత్సరం కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.

## నేడు ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే తాటిపర్తి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 31)



నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం ప్రజలకు అందుబాటులో ఉన్నారని కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఉదయం 9 గంటలకు ఆయన నివాస గృహంలో కేక్ కటింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని కార్యాలవర్గాలు తెలియజేశాయి ముఖ్యంగా నేడు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు ఏ ఒక్కరూ శాలువాలు పోలమాలలతో రావద్దని విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు ప్యాడ్ లు. పెన్నులు పెన్సిళ్లను అందజేయాలని ఆయన కోరారు. దయచేసి ఏ ఒక్కరు కూడా శాలువాలు పూలమాలలు బొకేలు తీసుకుని రావద్దని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పియస్ఆర్

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, డిశంబర్ 31)




కొత్త ఆకాంక్షలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న తరుణంలో మద్దిపాడు మండలంలోని ప్రజలకు, పియస్ఆర్ అభిమానులకు ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. గతం అందించిన అనుభవాలతో కొత్త యేడాదిలో ముందుకు సాగాలి. 2025 సంవత్సరంలో ప్రభుత్వ పెద్దలు తీసుకునే నిర్ణయం పురోగతికి మేలు మలుపు కావాలి. ప్రజా నిర్ణయం కచ్చితంగా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతలపై ప్రభావం చూపిస్తుంది. 2025 సంవత్సరం అందరిలో కొత్త ఉత్సాహాన్ని, సుఖ సంతోషాలను అందించాలని, ఈ నూతన ఏడాదిలో మీ జీవితాలు సుఖ సంతోషాలకు నెలవు కావాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలు విజయ వంతం కావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి


(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 31)



కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆనందాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ నూతన సంవత్సరంలో మీకు భగవంతుడు ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని , మీరు ప్రారంభించిన ప్రతి పనిలో గెలుపు పొందాలని కోరుకుంటున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 31)



ఉలవపాడు మండల ప్రజలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు మంగళవారం ఓ ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మరో మారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెండోరోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)

పోలీసు శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు మంగళవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా పీఎంటీ, పీఈటీ పరీక్షలు కొనసాగాయి. సిసి కెమేరాల పర్యవేక్షణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా ఈ పరీక్షలు జరిగాయి. ప్రణాళిక బద్ధంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక సాంకేతిక టెక్నాలజీతో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం 600 మంది అభ్యర్థులను హాజరు అవ్వలసి ఉండగా ఇందులో 249 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. 176 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. ఈ ఈవెంట్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, మహిళ పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, పిటిసి సిఐ రాజేష్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 31)



కందుకూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని ప్రజలందరూ కుల మత ప్రాంతీయ భేదాలను మరిచి సహోదర ప్రేమతో 2025 నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, శాంతి సామరస్యాలతో జీవించాలని,జగనన్న సంకల్పించిన సామాజిక న్యాయ సాధనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ,పేద వర్గాల ప్రజలు మరియు మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రైతులు కూలీలు, యువత,మహిళలు,శ్రామికులు నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణగా నిలుస్తుందని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే పోరుబాట తప్పదు

## అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిసెంబర్ 31)

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలను తక్షణ విడుదల చేయాలని కోరారు. నాన్ ఆప్కాస్, ఆప్కాస్ కార్మికులుగా ఏర్పడే సందర్భంలో ఒక్కో కార్మికుడికి 12 వేల రూపాయలు చొప్పున 12 లక్షల రూపాయలు ఎవరు తిన్నారో నిగ్గు తేల్చాలని ఆయన తెలిపారు అదే విధంగా మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు 3000 రూపాయలు, సహజ మరణం కింద మరణించిన కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు చెల్లించడంలో మున్సిపాలిటీ పాలకపక్షం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు .మున్సిపల్ కార్మికులకు రైన్ కోట్ లు నివేశ స్థలాలు గట్టి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు ట్రాక్టర్లు రిపేర్లు అయితే డ్రైవర్లే మరమ్మత్తుల ఖర్చులు భరించుకోవాలని కమిషనర్ హుకుం జారీ చేయడం మంచి పద్ధతి కాదని నియంతలాగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు మున్సిపల్ కార్మికులకు సబ్బులు నూనె పాదరక్షలు నాణ్యమైన సబ్బులు నూనె పాదరక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కానీయెడల పోరాటాలను దశలవారీగా తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నెలవల హరికృష్ణ, మధు, మహాలక్ష్మమ్మ, రమణమ్మ, మణి, తేజ, తదితరులు పాల్గొన్నారు.






# పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ఆర్థిక సాయం

## రవీంద్ర కుటుంబానికి రూ.33వేలు ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 31)

తర్లుపాడు మండలం లక్ష్మక్కపల్లి గ్రామం చాగలమర్రి రవీంద్ర అకాల మరణంతో ఐదుగురు ఆడపిల్లలు దిక్కులేనివారయ్యారు. తండ్రి అనారోగ్యంతో ఇల్లు గడవనప్పుడు పెద్ద కుమార్తె 13సం, రెడవ కుమార్తె 11సం చదువు మధ్యలో ఆపి కూలీలుగా మారారు.వీరి తల్లి శారీరక బలహీనురాలు. ఆమె ఆరోగ్యం అంతంత మాత్రమే. కుటుంబ భారమంత ఆడపిల్లలపై పడింది. కనుక ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకొని ఐదుగురు ఆడపిల్లలు చదువుకునేదుకు సహకరించాలని కోరుతున్నాము.వీరి పరిస్థితిని గమనించిన పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ఆ కుటుంబానికి అండగా నిలబడింది. ఇప్పటివరకు రూ.33వేలు ఆర్థిక సహకారం అందించింది. అనంత పద్మనాభ రావు,ప్రకాశం జిల్లా,కంభం,వాస్తవ్యులు, యన్.ఆర్.ఐ. స్వీడన్ దేశం.కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.మరియు కొత్తపల్లి ఎస్తేరు రాణి (హిందీపండిట్) రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మరికొందరికి సహకారంతో మరో రూ.13 వేలు సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి రవీంద్ర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర నాయకులు కొత్తపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ అనంత పద్మనాభ రావు గతంలో అనేక సేవా కార్యక్రమాలు ఆర్థిక సాయం అందించాడని తెలియజేస్తు మేము అడిగిన వెంటనే ఆర్థికంగా సహకరించిన అందరికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 31)




కందుకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం నూతన సంవత్సరం సందర్భంగా కందుకూరు పట్టణంలోని శివరాం కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులకు బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 31)



కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మానుగుంట అభిమానులకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలి అని అన్నారు. 2025లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి అని మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

# నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిశంబర్ 31)



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనే నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన ఎజెండాలుగా ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. 2025 నూతన సంవత్సరం వేడుకలు ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

## కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 31)

కావలి నియోజకవర్గ ప్రజలకు కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి ముందస్తుగా మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే కొత్త సంవత్సరంలో అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆనందాల మధ్య జీవించాలని ఆకాంక్షించారు. మీ ఆశీస్సులు ఉన్నంతవరకు కావలి నియోజకవర్గానికి సేవ చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, కావలి పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం చూడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం



## జిల్లా ప్రజలకు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 31)

ప్రకాశం జిల్లా ప్రజలకు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి. నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ ,సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. 2025లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని కోరారు. అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కూటమి పాలన ఉంటుంది. ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం చూడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఎమ్మెల్సీ, వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 31)

మీరు మీ కుటుంబ సభ్యులు నూతన సంవత్సరంలో మంచి ఆరోగ్యం , సుఖ సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్సీ, వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవలే మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించగా ప్రభుత్వం వారం రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించడం తెలిసిందే. జనవరి 1,2 తేదిలలో నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నామన్నారు. ఈ రెండు రోజులు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అందుబాటులో ఉండ లేనందుకు క్షమించాలన్నారు. దయచేసి అర్థం చేసుకుంటారని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించే నర్సింగ్, పారామెడికల్ సిబ్బందిపై చర్యలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 31)

పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపర్నెంట్ ఎఫ్ఎసిగా డాక్టర్ రామచంద్రరావు మంగళవారం స్థానిక వైద్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు దాకా ఇక్కడ పనిచేసిన సూపర్నెంట్ డాక్టర్ వనజ రత్నకుమారి బదిలీపై వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాస్పటల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తొలి ప్రాధాన్యతనిస్తానన్నారు. డాక్టర్లు, సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే నర్సింగ్, పారామెడికల్ సిబ్బందిపై చర్యలు చేపడుతామని స్పష్టం చేశారు. అనంతరం హాస్పిటల్ సిబ్బంది డాక్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు.